హైదరాబాద్ వార్త



# మెట్రో ప్రయాణికులకు శుభవార్త..!



**- వేళలు రాత్రి 11 గంటల వరకు పొడిగింపు**

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మెట్రో రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్. ఇకపై రాత్రి 11 గంటల వరకు మెట్రోలో ప్రయాణించవచ్చు. ఈనెల 10వ తేదీ నుంచి టర్మినల్ స్టేషన్లలో చివరి మెట్రో రైలు రాత్రి 11 గంటలకు బయలుదేరుతుందని హైదరాబాద్ మెట్రో రైలు ఎండి ఎన్వీఎస్‌రెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం రాత్రి 10.15 గంటల వరకే టర్మినల్ స్టేషన్ల నుంచి చివరి మెట్రో ఉండేది. దీన్ని మారుస్తూ సోమవారం నుంచి టర్మినల్ స్టేషన్లలో చివరి మెట్రో రైలు రాత్రి 11 గంటలకు బయలుదేరుతుందని తెలిపారు. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు మెట్రో రైలు వేళలు పొడిగించినట్లు చెప్పారు. ఎప్పటి లాగే ఉదయం 6 గంటల నుంచి మెట్రో సేవలు ప్రారంభమవుతాయి.

# మందు కిక్కెకింది...ముక్క దిగింది

**- దసరాకు లిక్కర్, నాన్‌వెజ్‌కు భారీగా గిరాకీ**
**- రూ.200కోట్లకుపైగా మద్యం అమ్మకాలు**
**- 30లక్షల కిలోలకుపైగా చికెన్ అమ్మకాలు**

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** హైదరాబాద్ మహానగరంలో దసరా పండగ మద్యం దుకాణాలు, చికెన్ దుకాణాల యజమానులు మరింత పండగ చేసుకున్నారు. తమ జేబులకు చిల్లులు పడుతున్నా, ఆరోగ్యం పాడవుతుందని తెలిసినా మందుబాబులు పట్టించుకోవడంలేదు. దసరా పండుగ పేరుతో పీకలదాక మద్యం తాగేశారు. రాత్రంతా విందు, వినోదాల్లో మునిగి తేలారు. ఈయేడాది దసరా పండగ సందర్భంగా మద్యం అమ్మకాలు, చికెన్ అమ్మకాలు రికార్డు స్థాయిలో పెరిగాయి. వారం రోజుల్లోనే రూ.222.23కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే 50 లక్షల కిలోల చికెన్ అమ్మకాలు జరిగాయి. ఒక్క వారంలోనే ఎన్నడూ లేనివిధంగా రూ.222.23కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గత సోమ, మంగళ, బుధవారాల్లో రూ.75కోట్ల అమ్మకాలు జరిగాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చేల్ జిల్లాల పరిధిలో 7.78లక్షల కేసుల లిక్కర్, మరో 2.36లక్షల కేసుల బీర్ల అమ్మకాలు చేసినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఇక ముక్క విషయానికి వస్తే భారీగానే పసందు చేసుకున్నారు. సాధారణ రోజుల్లో 10 లక్షల కిలోల చికెన్ అమ్మకాలు దసరా సందర్భంగా బుధవారం 30లక్షల కిలోల చికెన్, 10 లక్షల కిలోల మటన్ విక్రయాలు జరిగినట్లు హోల్‌సేల్ వ్యాపారులు పేర్కొన్నారు. రోజుకు సాధారణంగా 10 లక్షల కిలోల చికెన్ అమ్మకాలు జరుగుతుంటాయి. దసరా సందర్భంగా నగర వాసులు మటన్ కంటే చికెన్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. మటన్ ధర రూ.750-850 ఉండగా, చికెన్ ధర రూ.230-250 మధ్య ఉండటంతో చికెన్‌పైనే ఆసక్తి చూపించారు. దాదాపు వారం రోజుల్లో 50లక్షల కిలోలకు పైగా చికెన్ విక్రయాలు జరిగాయి. మటన్ 10-15లక్షల కిలోల మటన్ విక్రయాలు జరిగినట్లు అంచనా వేస్తున్నారు. మాంసం అమ్మకాల జోరు ఆదివారం వరకు ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు.



# అదే తీరు..!

**నగరంలో ఆగని మల్టీప్లెక్స్‌ల దోపిడీ**
**ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు**
**తగ్గని ధరలు..తినుబండారులకు అడ్డగోలు రేట్లు**
**పట్టించుకోని తూనికలు కొలతల అధికారులు**




**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** అది హైదరాబాద్ పంజాగుట్టలో పేరుమోసిన మల్టీప్లెక్స్ థియేటర్. రూ.30 విక్రయించాల్సిన90గ్రాముల పాప్‌కార్న్ ప్యాకెట్‌ను 310 రూ.లకు విక్రయిస్తున్నారు. రూ.20కి విక్ర యించాల్సిన రెండు సమోసాలను ఏకంగా రూ.100కు విక్రయిస్తు న్నారు. బేకరీల్లో రూ.10లభించే ఎగ్‌పఫ్‌ను ఏకంగా130కు విక్రయిస్తున్నారు. ఇదే కాదు నగర వ్యాప్తంగా మల్టీప్లెక్సుల్లో మునిపడి మాదిరిగానే తినుబండా రాలను ఇష్టారీతిన విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఎక్కడా అమలు కాకపోవడంతో ప్రేక్షకుల్లో నిరాశ తప్పడం లేదు. మూడేళ్లక్రితం ప్ర భుత్వం థియేటర్లు, మల్టీప్లెక్స్‌ల్లో కూల్ డ్రింక్, పాప్‌కార్న్ సమోసా, ఐస్‌క్రీం, నీళ్లబాటిల్ వంటి ఎమ్మె ర్పీ ధరలకే విక్రయించాలని ఉత్త ర్వులు జారీ చేసింది. దీంతో కొన్ని రోజు లపాటు థియేటర్లు, మల్టీప్లె క్స్‌లలో కొన్నిరోజులపాటు మార్పు వచ్చిం ది. కానీ ఇప్పుడు ఆ నిబంధనులను మల్టీప్లెక్స్ నిర్వాహ కులు పట్టించుకోవడం లేదు. సెలవురోజుల్లో, తీరిక సమయా ల్లో, స్నేహితులతో గానీ, కుటుంబసభ్యులతో గానీ వినోదం కోసం కాసేపు సినిమా చూద్దామని థియేటర్‌కు వెళ్ళేవారికి లోపల తిను బండారాల ధరలు చూస్తే ప్రేక్షకుడి అహ్లాదం, ఆనందాన్ని ఆవిరి చేస్తున్నాయి. పట్టించునే వారు లేకపోడంతో థియేటర్, మల్టీప్లె క్స్‌ల యజమానులు ఇష్టారాజ్యంగా తినుబండారాలను ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. కొన్ని తినుబం డారాలకు ధరలను కూడా వారే నిర్ణయించుకుంటున్నారు. నగరంలో సుమారు 120కిపైగా థియేటర్లు మల్టీప్లెక్స్‌లు ఉన్నా యి. సినిమా చూస్తున్నంత సేపు ఎంతో సంతోషంగా ఉన్న ప్రేక్షకులకు విరామ సమయంలో తినిబండారాల ధరలు చూస్తే ముచ్చెమటలు పడుతున్నాయి. విరామ సమయంలో కుటుంబ సభ్యులకు ఏదైనా తినిపిద్దామనుకుంటే ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. బయట ఉన్న ధరలతో పోలిస్తే థియేటర్ల లోపల ధరలు ఆకాశాన్నంటుతునా న్నయి. టికెట్టు ధర కంటే తినుబండారాల ధరలు అధికంగా ఉండటం ప్రేక్షకు డు జీర్ణించుకోలేకపోతున్నారు.

**అంతా మాఇష్టం :** ఏదైనా వస్తువు కానీ తినుబండారాలు కానీ త యారు చేసి వాటిని విక్రయించేందుకు ఎమ్మార్పీని నిర్ణయి స్తారు. ఆవస్తువు నాణ్యత, ముడి పదార్థాల విలువకు కొంతమేర లాభాన్ని జోడించి ఎమ్మార్పీని నిర్ణయిస్తారు. అయితే సినిమా థియేటర్లలో నిర్ణయించే తీరు మాత్రం ఎవరికీ అంతుబట్టడం లేదు. ఉదాహ రణకు ఆలుగడ్డ మైదాపిండి తదితర వస్తువులతో తయారు చేసిన సమేసాను సుమారు రూ.10నుండి 15 ఖర్చుతో తయారు చేస్తుం టారు. ఈ సమోసాలను ఏకంగా ఒక్కోదానికి రూ.50కి అమ్మడం ఎంతవరకు సంమంజసమని సాధారణ ప్రేక్షకులు ప్రశ్నిస్తున్నారు.

**నామమాత్రపు దాడులు :** ప్రేక్షకులను నిలువునా దోపిడీ చేస్తు న్నా..నిలువరించే అధికారం తమకు లేదని తూనికలు కొలతల శాఖ చేతులత్తేస్తుంది. అడ్డగోలుగా రేట్ ్లను నిర్ణయించి అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకునే తూనికలు కొలతలశాఖ అధికారులు మాత్రం చిత్రంగా చూస్తున్నారు. ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయించినప్పుడు, లేదా కొలతల్లో వ్యత్యాసం ఉంటేనే తాము దాడులు చేయగలమని వారు అంటున్నారు. అప్పుడప్పు డు దాడులు నిర్వహించి జరిమానాలు విధించడం, నోటీసులు జారీ చేయడం తప్ప గట్టిచర్యలు తీసుకునే అధికారం తమకు లేదని తెలుపుతున్నారు.



## వేంకటేశ్వర వైభవోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**- టీటీడీ ప్రచార రథంను ప్రారంభించిన నిర్వాహకులు**

**ధర్నాచౌక్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** ఈనెల 11 నుండి 15 వరకు ఇందిరాపార్కు వద్ద నున్న ఎన్టీఆర్ స్టేడియంలో జరగనున్న వెంకటేశ్వర వైభవోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వైభవోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం టీటీడీ అధికారులు, నిర్వాహకులు పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి ప్రత్యేక ప్రచార రథాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, నిర్వాహకులు హర్షవర్ధన్ బాబు, వంశీరాం, సుబ్బారెడ్డి, అపర్ణ, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

**నార్సింగి, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** ఆర్టీసి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ మహిళ మృతి చెందిన ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం నాగిరెడ్డిగూడ గ్రామానికి చెందిన అనిల్‌గౌడ్ కూరగాయల వ్యాపా రం చేస్తుంటాడు. శుక్రవారం ఉదయం తన భార్య అనిత(40)తో కలిసి హైదరాబాద్‌లోని జియాగూడ మండికి వెళ్లి మాంసం తీసుకున్నాడు. తిరిగి తన స్వగ్రామమైన నాగిరెడ్డిగూడకు స్కూటిపై వెళ్తుండగా లంగర్‌హౌస్-అప్పా రేడియల్ రోడ్డు హైదర్షాకోట్ గ్రామం వద్దకు రాగానే వెనుకాల నుంచి వేగంగా దూసుకువచ్చిన ఆర్టీసి బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై ఉన్న భార్య, భర్తలిద్దరూ కింద పడడంతో తీవ్ర రక్తస్రావమైన అనిత అక్కడికక్కడే దుర్మరణం చెందింది. తీవ్రంగా గాయపడ్డ అనిల్‌గౌడ్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహంను ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



సంఘటనా స్థలంలో అనిత మృతదేహం

## 14న సిపిఐ బహిరంగసభ పోస్టర్ ఆవిష్కరణ

**శామీర్‌పేట :** 14న విజయవాడలో సిపిఐ బహిరంగసభ జరుగుతుందని, ఈ బహిరంగసభకు భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మూడుచింతలపల్లి మండల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్ కోరారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలో సిపిఐ బహిరంగ సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. సిపిఐ జాతీయ మహాసభల సందర్భంగ జరిగే బహిరంగసభకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లనున్నట్లు టి.రాములుగౌడ్ పేర్కొన్నారు.

# కాళేశ్వరం గోదావరి వరదల్లో ఇద్దరు నగర యువకుల గల్లంతు

**- ఒక మృతదేహం వెలికితీత**
**- మరో మృతదేహం కోసం గాలింపు**



మృతుడు పవన్



మృతుడు వినోద్

**చిక్కడపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** హైదరాబాద్‌నగరంలోని రామ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఇద్దరుయువకులు కాళేశ్వరం గోదావరి నదిలో శుక్రవారం గల్లంతయ్యారు. ఈ సంఘటన ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. ఈ సంఘటనకు సంబంధించి భూపాల్‌పల్లిజిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌రావు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముషీరాబాద్‌నియో జకవర్గంలోని రామ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్ రవీందర్ కుమారుడు వినోద్(21), అదే ప్రాంతానికి చెందిన పెయింటర్ నర్సింగరావు కుమారుడు పవన్(20)లతో పాటు మరికొంత మంది రామ్‌నగర్‌లో దుర్గామాత ఉత్సవాలు పూర్తి కావడంతో అమ్మవారిని నిమజ్జనం చేయడానికి శుక్రవారం ఉదయం కాళేశ్వరంకు తీసుకువచ్చారు. కాగా గత కొన్ని రోజుల నుంచి ఎడదెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో గోదావరి వరద ఉధృత్తి తీవ్రంగా ఉంది. నీటి ప్రవాహం అధికంగా ప్రవహిస్తోంది. కాగా ఇదే సమయంలో దుర్గా అమ్మవారి విగ్రహాన్నినిమజ్జనం చేయడానికి హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చిన సుమారు 30 మంది గోదావరి నదిలోకి అమ్మవారి విగ్రహంతోపాటు వెళ్లారు. కాగా వినోద్, పవన్‌లు నదిలోపలికి వెళ్ళడంతో లోతు తెలియకపోవడంతో గోదావరి ఉధృతికి వారిరువురు కొట్టుకుపోయారు. తోటివారు వీరి కోసం ఎంత శ్రమించినాకూడా ఫలితం లేకుండా పోయింది. చివరకు జాలర్లసహాయంతో గాలింపులు చేపట్టగా ఒక్క వినోద్ మృతదేహాన్ని కనుగొన్నారు. కాగా పవన్ మృతదేహం కోసం జాలర్లు ఎంత వెతికినా కూడా లభించలేదు. చీకటి కావడంతో జాలర్లు శనివారం ఉదయం తిరిగి సర్చ్ ఆపరేషన్ చేపడుతారని ఎస్ఐ లక్ష్మణ్‌రావు వివరించారు. సంఘటనాస్థలాన్ని కాటారం డిఎస్‌పి మోహన్‌రెడ్డి, మహదేవ్‌పూర్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ తదితరులు సంఘటనాస్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా వినోద్ మృతదేహాన్ని మహదేవ్‌పూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. కాగా మృతుల కుటంబాలకు సమాచారాన్ని అందించడం జరిగిందని పోలీసుల తెలిపారు. కాళేశ్వరం పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



మృతదేహాన్ని బయటకు తీసిన జాలర్లు

**రామ్‌నగర్‌లో విషాదఛాయలు :** కాగా రామ్‌నగర్ ప్రాంతానికి చెందిన వినోద్(21), పవన్(20) గోదావరి వరదల్లో చిక్కుకుని మృత్యువువాత పడిన సంఘటనతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నారు. నిన్నమొన్నటి వరకు తొమ్మిది రోజుల పాటు దేవినవరాత్రోత్సవాల్లో తమతో కలిసి ఉత్సవాల్లోపాల్గొన్న వీరువురు తిరిగిరాని లోకాలకు వెళ్లిన విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుల తల్లిదండ్రులు తీవ్ర పుత్రశోకంతో ఉండడం పలువురిని కలచివేసింది.

## శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో వైభవంగా దీపావళీ మహోత్సవాలు

**చార్మినార్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో జరగనున్న దీపావళీ పూజ మహోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామిని కలిసి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ట్రస్టీ శశికళ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్బంగా మందిరం ట్రస్టీ శశికళ మాట్లాడుతూ చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అత్యంత వైభవంగా దీపావళీ మహోత్సవాలను నిర్వహించనున్నామని తెలిపారు. పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



చిన్న జీయర్ స్వామికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం



మూసీలోకి వరద నీటిని వదిలిపెడ్తున్న దృశ్యం

## తుఫాను ప్రభావంతో మళ్లీ జంట జలాశయాల గేట్లు ఎత్తివేత

**నార్సింగి, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరం శివారు ప్రాంతాలలో ఉన్న జంట జలాశయాల గేట్లను జల మండలి అధికారులు మళ్లీ ఎత్తారు. పెద్ద ఎత్తున వస్తున్న వరద నీటిని దిగువకు వదిలి పెట్టారు. మూసీనది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని తెలిపారు. ఎగువ ప్రాంతాలైన మోమిన్‌పేట్, శంకర్‌పల్లి, మొయినాబాద్, చేవెళ్ల ప్రాంతాలలో భారీ వర్షాలు కురువడంతో వాగులన్నీ పొంగి పొర్లాయి. పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి జంట జలాశయాలలో కలిసింది. దీంతో జంట జలాశయాలు రెండు నిండుకుండల్లా మారాయి.

**గండిపేట్ :** గండిపేట్ జలాశయం వద్ద రెండు గేట్లు 2.ఫీట్లు పైకెత్తి 476.క్యూసెక్కుల నీటిని మూసీ దనిలోకి వదిలినట్లు డిజిఎం నరహరి తెలిపారు. గండిపేట్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 1790. అడుగులు(3.90టిఎంసి)లు కాగా ప్రస్తుతం 1,790అడుగులకు చేరుకుంది. 450.క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 476.క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలామని వివరించారు.

**హిమాయత్ సాగర్ :** హిమాయత్ సాగర్ జలాశయం వద్ద మూడుగేట్లు 2.ఫీట్లు పైకి ఎత్తి దిగువకు 2,060క్యూసెక్కుల నీటిని వదిలి పెట్టినట్లు డిజిఎం రేణుక తెలిపారు. ఈ జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 1763.50(2.970టిఎంసి)అడుగులు కాగా ప్రస్తుతం 1763.50కు చేరుకుందని, దీంతో 3.గేట్లు ఎత్తి నీటిని వదలి పెట్టినట్లు తెలిపారు. ఇన్‌ఫ్లో 1,800అడుగులు కాగా 2,060 నీటిని ఈసీ నదిలోకి వదిలామన్నారు.



హకీమ్‌పేట్‌లోని సిఆర్‌పిఎఫ్ సెంటర్‌లో ఆర్‌పిఎఫ్ 30వ వార్షికోత్సవం సందర్భంగా పరేడ్ నిర్వహిస్తున్న ఆర్‌పిఎఫ్

# తెలంగాణ ఉద్యమ నేతలకు ప్రాధాన్యత ఇస్తాం - మంత్రి హరీశ్‌రావ్

**కంటోన్మెంట్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ఉద్యమ నేతలకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య, వ్యవసాయ మార్కెట్ శాఖల మంత్రి హరీశ్ రావ్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు ప్రభాకర్, ఉద్యమ నేతలు ప్రభుగుప్త, ఎం.షర్వీన్, రంగ రవిందర్ గుప్తలు మాట్లాడుతూ టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి తెలంగాణ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిన ఉద్యమ నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని, అదే విధంగా బోయిన్‌పల్లి మార్కెట్ ఛైర్మన్ పదవి ఉద్యమ కారులకు కేటాయించాలని మంత్రి హరీశ్ రావ్‌కు విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు. అందుకు సానుకూలంగా మంత్రి స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ఉద్యమ నాయకులు సురేశ్, శ్రీను, నిఖీల్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ ఉద్యమ నేతలు

# రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ఇంటిదారి పట్టకతప్పదు

**సికింద్రాబాద్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణను సాధించడంలో 1400 మది బలిదానం చేస్తే అధికారాన్ని అనుభవిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను విస్మరించి భారతీయ రాష్ట్ర సమితిగా పార్టీ పేరు మార్చడం తన నియంత పోకడలకు నిదర్శనమని, మరో నైజాంను తలపిస్తున్నాడని బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను ఈరోజు అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. శుక్రవారం మేకల సారంగపాణీ విలేకరులతో మాట్లాడుతూ అనేక వాగ్దానాలు చేసిన కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్ర ధనాన్ని దోచుకున్నారని అన్నారు. పోరాట సమయంలో ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న నేతలు ఇప్పుడు కోట్లకు పడగలెత్తుతున్నారని చెప్పారు. త్వరలోనే వీరి బతుకు బండారం బయటపెడతామన్నారు. నిధులు, నీళ్ళు, నియామకాల పేరుతో తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డంపెట్టుకొని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్కటి సాధించలేదని, ఇప్పటి పరిస్థితిలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల సమస్యలను పక్కదారి పట్టించడం, తన ఇస్థిత్వాన్ని కాపాడుకోవడం కోసం టీఆర్ఎస్‌ను ఇప్పుడు బీఆర్ఎస్‌గా పార్టీ పేరును మార్చారన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా వీస్తున్న గాలులకు బీఆర్ఎస్ నామరూపాలు లేకుండా పోతుందని సారంగపాణి పేర్కొన్నారు.

**గంగపుత్రులు అన్ని రంగాలలో రాణించాలి :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు గంగపుత్ర సంఘం కోసం మూడెకరాల స్థలం, భవన నిర్మాణం, సంక్షేమం కోసం రూ.3కోట్లు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది దేశబోయిన రఘు ప్రభుత్వాన్ని కోరారు. దసరా ఉత్సవాలలో భాగంగా ప్రతియేడు నిర్వహించే అలై బలై కార్యాక్రమాన్ని బౌద్ధ నగర్‌లోని గంగపుత్ర సొసైటీ భవనంలో జరిపారు. ఈ కార్యాక్రమంలో కర్మకొండ సత్యనారాయణ, కటుకూరి రమేష్, హరనాథ్, పాక మూర్తి, పెంటయ్య, పుల్లయ్య, కొండస్వామి, నరహరి, సంపత్ కుమార్, నర్సింగ్, ప్రభాకర్, ఈశ్వర్‌లు పాల్గొన్నారు.


రఘును సన్మానిస్తున్న గంగపుత్ర సంఘం నేతలు

# లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో అనారోగ్యంతో యువకుడు మృతి

**నాంపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** నాంపల్లి (హైదరాబాద్) జీఆర్‌పి పరిధిలోని లింగంపల్లి రైల్వేస్టేషన్ ఫ్లాట్‌ఫామ్ నంబరు 6లో ఒక గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైంది. జీఆర్‌పి హెచ్‌కానిస్టేబుల్ ఎ.శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం ఒక గుర్తుతెలియని యువకుడు అనారోగ్య కారణాలతో క్షీణించి లింగంపల్లి రైల్వేస్టేషన్ 6వ నంబరు ఫ్లాట్‌ఫామ్‌పై మధ్య గేట్ సమీపంలో 31వ నంబరు ఇనుపదిమ్మ దగ్గర సహజ మరణం చెందాడు. మృతుడు వయస్సు 35-40 సంవత్సరాలు. ఎత్తు 5.5 అడుగులు. బ్రౌన్‌కలర్ జుట్టు, కోలముఖం. కడుపుమీద పుట్టుమచ్చ ఉంది. మృతుడు తెలుపురంగు గీతల ఫుల్‌షర్టు, తెల్లరంగు హాఫ్ బనియన్, నల్లరంగు మొలత్రాడు ధరించి ఉన్నాడు. పంచనామా అనంతరం మృతుడు శవాన్ని ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచినట్లు, మృతుడు సంబంధీకులు పూర్తి వివరాలకు నాంపల్లి జీఆర్‌పి పోలీసుస్టేషన్ నంబరు 040-23202238 లేదా హెడ్‌కానిస్టేబుల్ ఎ.శ్రీనివాసు మొబైల్ నంబరు 7901151889లో సంప్రదించవచ్చునని తెలిపారు.


మృతుడు గుర్తుతెలియని యువకుడు

# శ్రీ కనకదుర్గ నాగదేవత సహిత పోచమ్మ దేవాలయంలో అన్నదానం

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** వివేకానందనగర్ కాలనీ శ్రీ కనకదుర్గ నాగదేవత సహిత పోచమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం అమ్మవారి నిమజ్జనం సందర్భంగా వివేకానందనగర్ కాలనీ శ్రీ కనకదుర్గ నాగదేవత సహిత పోచమ్మ దేవాలయంలో పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతీ సంవత్సరంలాగానే ఆలయ కమిటీ సభ్యులు ఈ సంవత్సరం కూడా భక్తులకు అన్నసమారాధన చేశారు. అన్నదాతలు గినాలాల్ ద్రౌపతిదేవి దంపులు పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి కలవల ఏడుకొండలు, మునగాల పద్మారావు, రవీందర్ ముదిరాజ్, పులివల్ల శ్రీనివాస్‌యాదవ్, మాచర్ల శీను, పోలిశెట్టి శ్రీను, నాగేశ్వరరావు, సి.ప్రసాద్, సత్యనారాయణ, కేశవరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


అన్నదానంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

# ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అవకాశం ఇవ్వండి

## - ఇంద్రసేనారెడ్డిని కలిసిన బిజెపి సీనియర్ నేత పార్థసారథి

**చిక్కడపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** ముషీరాబాద్ అసెంబ్లీ నియోజవర్గం నుంచి రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అనుయాయులు అయిన ఆ పార్టీ సీనియర్ నేత సి.పార్థసారథి పార్టీ కార్యాలయం ఇంచార్జ్, జాతీయ బిజెపి కార్యవర్గసభ్యుడు ఎన్.ఇంద్రసే నారెడ్డిని కలిసి తనకు ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. బిజెపి రామ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు కలకోట అరుణ్, పారీ నేత జైపాల్‌రెడ్డితో కలిసి ఈ మేరకు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిందిగా కోరుతూ బయోడేటా అందించారు. గత నాలుగు దశాబ్దాలుగా డాక్టర్ కె.లక్ష్మణ్‌నాయకత్వంలో పార్టీ కోసం ఎంతో పనిచేశానని, ఒక వేళ పార్టీ ఆదేశిస్తే తాను పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నట్లు వివరించారు. తాను సగర కులానికి చెందిన వ్యక్తిగా, ఇంతవరకు చట్టసభలో ఈ వర్గాలకు ప్రాతినిధ్యం లేదని అన్నారు. తాను నియోజకవర్గంలో తనవంతుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇడబ్ల్యుఎస్ క్వార్టర్స్ వాసులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ వంటి సమస్యలు తీర్చడం జరిగిందని, డాక్టర్ లక్ష్మణ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కమ్యునిటీ హాళ్ళ నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.


ఎన్.ఇంద్రసేనారెడ్డిని కలిసిన సి.పార్థసారథి

# ముఖ్య మంత్రి సహాయ నిధితో ఉపయోగం

**కంటోన్మెంట్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు మృత్యువాత పడకుండా మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడు తుందని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. తుకారాంగేట్ మాన్‌గరోడి బస్తీలో నివాసం ఉంటున్న అశోక్ అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ వెంటనే స్పందించి ఆ రోగికి 10 వేల రూపాయల నగదును కార్పొరేటర్ లింగాని ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నక్క మధు, మాన్‌గరోడి బస్తీ అధ్యక్షుడు యు.సనాదన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం చేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న

# జోనల్ కమిషనర్‌కు కాలనీ సమస్యలపై వినతి

**జీడిమెట్ల, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్ నాయక్‌నగర్ సంక్షేమ సంఘం సభ్యులు శుక్రవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతను మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాలనీలోని సమస్యలపై ఎస్.ఆర్ నాయక్‌నగర్ సంక్షేమ సంఘం సభ్యులు గుబ్బల లక్ష్మీనారాయణ జోనల్ కమిషనర్ మమతకు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో డ్రైనేజీ పైపులైన్లు వేయడం వల్ల రోడ్డు పూర్తిగా పాడైయ్యాయని, కొత్త సీసీ రోడ్డును ఏర్పాటు చేయాలని విన్నవించారు. కాలనీలో ఎక్కడ చూసినా చెత్త చెదారంతో ప్రజలు ఇబ్బంది లు పడుతున్నారని, పారిశుద్ధ్య కార్మికులు, నాయకులు పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ మమత సంబందిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు బొబ్బ ప్రసాద్, మల్లేష్‌గౌడ్, శ్రీనివాస్ గుప్త, కూరపాటి ప్రభాకర్, అనోక్, మోహన్, కులకర్ణి, గుబ్బల తేజ తదితరులు ఉన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న గుబ్బల లక్ష్మీనారాయణ

# ఎమ్మెల్సీకి దసరా శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ నాయకులు

**పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** విజయ దశమి పండుగ సందర్భంగా మేడ్చల్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రా జును కుత్బుల్లాపూర్‌కు చెందిన ఉద్యమ నాయకులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూధన్ రాజు, గౌసుద్దీన్, సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.


శాలువాతో సత్కరిస్తున్న గుమ్మడి మధుసూధన్

# న్యాయసేవలపై మహిళా ఖైదీలకు అవగాహన

## - సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైశ్వాల్

**నాంపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్ జడ్జి పాపిరెడ్డి సూచనల మేరకు మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్ చంచల్‌గూడలోని మహిళా జైలును సందర్శించారు. ఆమె అక్కడి ఖైదీలతో మాట్లాడి వారికేమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడున్న పలువురు విదేశీ ఖైదీలతో కూడా మాట్లాడారు. అక్కడి వారికి రాధిక జైశ్వాల్ ఉచిత న్యాయసేవల గురించి వివరించి తగు అవగాహన కల్పించారు. జైలు సూపరింటెండెంట్, సిబ్బందితో కలిసి జైలు పరిసరాలను, పరిశుభ్రతను, వంటగదిని, నీటి సదుపాయాలు, స్టోర్‌రూంలోని వంటసామాగ్రి, వంటలను స్వయంగా పరిశీలించి సంతృప్తి చెందారు. ఖైదీలకు ఎల్లప్పుడు వైద్యులు, వైద్యసదుపాయాలు అందుబాటులో ఉంటున్నాయా అన్న విషయాన్ని ఆరాతీసి తెలుసుకొని సరిగ్గానే ఉన్నాయని నిర్ధారించుకొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జడ్జి రాధిక జైశ్వాల్, జైలు సిబ్బంది

# రసమయి సాలూరి సంగీత పురస్కారాల ప్రదానోత్సవం

**రవీంద్రభారతి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, కలైమామణి, కళాప్రపూర్ణ, సంగీతసమ్రాట్ డా. సాలూరు రాజేశ్వరరావు శత జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని గత నాలుగు దశాబ్దాలకుపైగా సంగీత కళలో విశేషమైన కృషిచేస్తున్న స్వరకర్తలు, గాయకులకు ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి సాలూరి శతజయంతి సంగీత పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. ఎం.కె.రాము విలేకరులకు తెలిపారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 11 మంగళవారం సాయంత్రం 5.30గంటల నుండి ఏపి మాజీమంత్రి మండలి బుద్ధప్రసాద్ సభాధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులుగా జస్టిస్ బి.చంద్రకుమార్, ఎం.నరసింహప్ప, ఆత్మీయ అతిథులుగా సాలూరి కోటి, సాలూరి వాసూరావు తదితరులు పాల్గొని లబ్ధప్రతిష్టులకు సాలూరి శతజయంతి సంగీత పురస్కారాలను ప్రదానం చేస్తారని వివరించారు. సభకుముం దు పురస్కార స్వీకర్తలైన గాయకులచే డా. సాలూరి రాజేశ్వరరావు స్వరపరచిన సంగీత ప్రధాన గీతం 'రాసలీల ఇకచాలు' తదితర ఆపాత మధురమైన ఆణిముత్యాల్లాంటి గీతాల ఆలాపన, శశికళాస్వామి ఆలపించి చిత్రీకరించిన డివిడి ఆవిష్కరణ తదితర కార్యక్రమాలుంటాయని, అధికసంఖ్యలో సంగీతప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని ఆస్వాదించి, విజయవంతం చేయాలని డా. ఎం.కె.రాము కోరారు.

# 9న మేరు సంఘం సర్వ సభ్య సమావేశం

**సైఫాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** తెలంగాణ మేరు సంఘం సర్వసభ్య సమావేశం-2022, దసరా ఆత్మీయ సమ్మేళనం, యువతీ యువకుల ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 9వ తేదీన ఉప్పల్ భగాయత్ మేర ఆత్మగౌరవ భవనంలో జరుగుతుం దనిమేరు సంఘం తెలిపింది, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, గంగుల కమలాకర్, వి.శ్రీనివాస్‌గౌడ్, సబితాఇంద్రారెడ్డి, బిసి కమిషన్ ఛైర్మన్ వి.కృష్ణమోహన్, ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, మేర ఆత్మగౌరవ భవన ట్రస్టు ఛైర్మన్ కొవ్వూరు భాస్కర్‌రావు తదితరులు పాల్గొంటారని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొవ్వూరు భాస్కర్‌రావు, దీకొండ నర్సింగ్‌రావు, కోశాధికారి కీర్తి శేఖర్ తదితరులు ఆహ్వాన పత్రికను అవిష్కరించి మాట్లాడారు. మేర ఆత్మగౌరవ భవనం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్‌లో ఒక ఎకరం భూమి కేటాయించిందని, భవన నిర్మాణానికి ఒక కోటి రూపాయలు కేటాయించిందని భవనం నిర్మాణం కొనసాగుతున్నదని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మేరు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచీకరణ నేపధ్యంలో దర్జీ వృత్తిలోకి ఇతరులు ప్రవేశించడం వల్ల మేరు కులస్తుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పోలీస్, ఆసుపత్రులు తదితర విభాగాల్లో దుస్తులు కుట్టె పనిని మేరు కులస్తులకు అప్పగించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న కొవ్వూరు భాస్కర్‌రావు

# సేవా భయ్యా సేవా సంఘం నవరాత్రి ఉత్సవ కమిటీ ప్రత్యేక పూజలు

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** సేవా భయ్యా సేవా సంఘం నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 26వ సంవత్సర దేవి శరన్నవరాత్రి ముగింపు సమారోహంగా 9రోజులు పూజలు అందుకొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాపునగర్ సీనియర్ సిటీజన్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు వి.బాలునాయక్, అసోసియేషన్ ఛైర్మన్ టి.మదన్‌సింగ్, నిర్వాహకులు రాకేష్‌జాదవ్, పి.చరణ్‌సింగ్, రాజ్‌కుమార్‌జాదవ్, నవీన్‌సింగ్ రాథోడ్‌లు అమ్మవారి ప్రతిమను ఊరేగింపు యాత్రలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.


అభినందనలు తెలుపుతున్న కొంతం దీపిక

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అభినందిస్తున్న కార్పొరేటర్

**కంటోన్మెంట్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక శుక్రవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్య సభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జాతీయ కమీషన్ మాజీ మెంబర్ కె.రాములు, బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాని, పార్లమెంట్ కన్వీనర్, రాజశేఖర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకుడు కొంతం నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తిలక్‌రోడ్‌లో డ్రైనేజి సమస్య పరిష్కారం


పనులు చేయిస్తున్న కార్పొరేటర్ అమృత

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** నల్లకుంట డివిజన్‌లోని తిలక్‌నగర్ మెయిన్‌రోడ్‌పై మ్యాన్ హోల్స్ సమస్యను శుక్రవారం స్థానిక కార్పోరేటర్ అమృత జలమండలి అధికారులు, సిబ్బందితో కలిసి బాగు చేయించడం జరిగింది. ఇంతకు ముందు స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్పోరేటర్ వెంటనే స్పందించి జలమండలి అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించడం జరిగింది. రోడ్డుపైన డ్రైనేజీ లైన్‌ను బాగుచేయించడం జరిగింది.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి టీ.ఎన్.శ్రీనివాస్

**కంటోన్మెంట్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ 2వ వార్డు రసూల్‌పురా, అర్జున్ నగర్ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి మంజూరైన పెన్షన్ కార్డులను టీ.ఎన్. చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నర్సింహ్మా, ప్రకాశ్, ప్రవీణ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ దేశంలో బలమైన పార్టీగా ఎదుగుతుంది

**కంటోన్మెంట్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకునే నిర్ణయాలు అన్ని విజయం సాధిస్తాయని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లేందుకు సిఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ శుక్రవారం అడ్డగుట్టలో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. అదే విధంగా దేశంలో బిఆర్ఎస్ పార్టీ బలమైన పార్టీగా ఎదిగి కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందని ధీమా వ్యక్తం చేశారు.


సంబరాలు చేసుకుంటున్న టిఆర్ఎస్ నేతలు

# డాక్టర్ లక్ష్మణ్‌ను కలిసిన కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

**చిక్కడపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** విజయ దశిమి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్, బిజెపి నగర నాయకుడు ఎ.వినయ్‌కుమార్ బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఆనంద్‌రావు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. డివిజన్‌లో పార్టీ అభివృద్ధిచేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నేతలకు డాక్టర్ కె.లక్ష్మణ్ విజ్ఞప్తిచేశారు.


డాక్టర్ లక్ష్మణ్‌కు అభినందనలు తెలుపుతున్న కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్ తదితరులు

# నగదు బదిలీని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి

## గొర్రెల కాపరుల సంక్షేమసంఘం అధ్యక్షులు శ్రీహరి యాదవ్

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** సబ్సీడీ గొరరెల పంపిణీ పథకాన్ని నగదు బదిలీగా మార్చడాన్ని తాము స్వాగతిస్తున్నామని ప్రస్తుతం ఫైలెట్ ప్రాజెక్ట్ కింద యాదాద్రి భువ నగిరి-నల్గొండ జిల్లాల్లో అమలు చేస్తున్న ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా గొరరెల పంపిణీ పథకాన్ని నగదు బదిలీగా మార్చాలని రాష్ట్ర మంత్రులు,ప్రజాప్రతినిధులను కలిసి తమ స్థితిగతులు, అందులో జరుగుతున్న అవకతవకలను వివరించామన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం స్పందించి నగదు బదిలీ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాలో నగదు జమ చేస్తుందని అందుకు సహకరించిన మంత్రి హరీష్‌రావును కృతజ్ఞతలు తెలిపామన్నారు. అలాగే గొర్రెల పెంపకం దారులకు ప్రమాదవశాత్తు చనిపోతే ఐదులక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అడగ్గా త్వరలో అమలు చేస్తామని మంత్రి తెలిపారన్నారు. అలాగే జీవో 6ను రద్దు చేస్తూ రాష్ట్రంలోని నూతన జిల్లాల్లో సహకార యూనిట్లను ఏర్పాటు చేస్తూ గ్రామ సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకల మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షులు మల్లేష్‌యాదవ్, ఉప్పరి శ్రీనివాస్‌యాదవ్, గొడుగు రాజ్‌కుమార్ యాదవ్, వివిధ జిల్లాల అధ్యక్షులు నాగరాజు యాదవ్, మల్లేశం యాదవ్, శ్రీనివాస్ యాదవ్, చంద్రమౌళి యాదవ్, పోతనవేణి రాజన్న యాదవ్, కోటి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీహరియాదవ్

# బ్రహ్మశ్రీ హనుమంతరాయశర్మకు వెండి త్రిశూలం బహుకరణ

**చిక్కడపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** ఆత్మబంధు, ఆగమశిరోమణి, స్వర్ణకంకణ సన్మాన గ్రహీత, కల్యాణానంద పీఠం అధినేత, ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయ్య శర్మకు చిక్కడపల్లి నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్, పీఠం శిష్యులు సంయుక్తంగా 'వెండి త్రిశూలం' బహుకరించే కార్యక్రమం జరిగింది. చిక్కడపల్లిలో నేతాజిఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్, రాపర్తి రాజగోపాల్, చంద్రమోహన్‌గౌడ్, పెండ్యాల చందర్, పలుస శివకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద విశేష అలంకరణలు చేశారు. గత 25 సంవత్సరాల నుంచి అసోసియేషన్ అమ్మవారి ఉత్సవాలను నిర్వహించడంతో పాటు అమ్మవారి సేవలో పాల్గొంటున్నందుకుగాను బ్రహ్మశ్రీహనుమంతరాయశర్యకు అమ్మవారి రూపంగా భావించి గుర్తింపుగా ఈ 'వెండి త్రిశూలం'ను అందించారు.


వెండి త్రిశూలాన్ని బహుకరిస్తున్న దృశ్యం

# మున్సిపల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**నార్సింగి, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మున్సిపల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం గండిపేట్ మండలం లోని బండ్లగూడలో మున్సిపల్ కార్మికుల జిల్లా రెండో మహాసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సుధాకర్ మాట్లాడుతూ అత్యంత కింది స్థాయిలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికుల కనీస వేతనాలను పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మన పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో వలే మన వద్ద కూడా కార్మికులకు కనీస వేతనాలను రూ.21.వేలు చెల్లించాలని, ఏదేని కారణాలతో కార్మికులు మృతి చెందితే దహన సంస్కారాలకు రూ.25.వేలు ఇవ్వాలని, సహజంగా మరణిస్తే రూ.లక్ష, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షల భీమా సౌకర్యంను కల్పించాలని పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళిత బంధు వంటి పతకాలను కార్మికులకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కిషన్, అధ్యక్ష, కార్యదర్శిలు జగదీష్, చంద్రమోహన్, కోశాధికారి మల్లేష్, రాములు, దేవేందర్, రుద్రకుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీను ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షులుగా యాదిగిరి, ప్రధాన కార్యదర్శిగా కిషన్, కోశాధికారిగా హైమద్‌లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.



మాట్లాడుతున్న రుద్రకుమార్ యాదవ్

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** పేదులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా వైద్యులు ముందుకు రావాలని వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా భావంతో వైద్యం అందించాలని నీలిమ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ నీలిమ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం వెంగళరావు నగర్ పడమర శ్రీనివాస్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వీకేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పేదల ఆరోగ్యం విషయంలో తగిన విధంగా సేవలు అందించేందుకుగాను వైద్యులు తమవంతు బాధ్యతగా సేవాగుణంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ కిరణ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అమ్మ వారి తిరువీధి సేవ ఊరేగింపు

**యాకుత్‌పురా, అక్టోబరు 7, ప్రభాతవార్త :** పాతబస్తీ మీరాలం మండిలో శ్రీ మహంకాళేశ్వర అమ్మవారి తిరువీధి సేవ కన్నుల పండుగగా జరిగింది. మందిరం నుంచి ప్రారంభమైన ఊరేగింపు పలు ప్రాంతాలలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మీరాలం మండి శ్రీ మహంకాళ్వేర మందిరం చైర్మన్ గాజుల అంజయ్యతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారానికి తరలిన నేతలు



మునుగోడు ఎన్నికల ప్రచారానికి బయలుదేరిన ఎమ్మెల్యే బేతి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** మునుగోడు ఎన్నికల ప్రచారానికి ఉప్పల్ నియోజకవర్గం నుంచి పలువురు పార్టీ నేతలు తరలివెళ్లారు. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కె.ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర నేతలు తరలివెళ్లారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, ధన్‌పాల్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మహేందర్‌రెడ్డి, గిరిబాబు, ముత్యంరెడ్డి, డా.బి.వి. చారి, వేముల సంతోష్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు,కుమారస్వామి, సోమిరెడ్డి, రాజు, మస్క సుధాకర్, నరేష్, శివ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బిజెపి నుంచి మాజీ వైస్ చైర్మన్ గొరిగె కృష్ణ, పలువురు పార్టీ నేతలు మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత ఉరేగింపు వేడుకలు



ఇన్‌స్పెక్టర్‌ను సత్కరిస్తున్న సత్యనారాయణగౌడ్

**హయత్‌నగర్, అక్టోబరు 7 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి పసుమాముల గ్రామంలో చంద్రయూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం రాత్రి ఘనంగా జరిగింది. ఆర్గనైజేషన్ ఫౌండర్ మోడెపు సత్యనారాయణ ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా అమ్మవారిని ప్రతిష్టించడం జరుగుతోంది. గురువారం రాత్రి నిర్వహించిన అమ్మవారి ఊరేగింపు కార్యక్రమానికి హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాక్షించారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు చెట్టి నవీన్‌గౌడ్, పెరుక శ్రీధర్, జోర్కవేణు, బి.సాయి, శ్రీశైలం పాల్గొన్నారు.

## జిల్లెలగూడ శ్రీవారి ఆలయంలో కనుల పండువగా రావణ దహనం

**సరూర్‌నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విజయదశమి సందర్భంగా రావణాసురుని దహన కార్యక్రమం కనుల పండువగా జరిగింది. పండుగను పురస్కరించుకొని సాంప్రదాయం ప్రకారం పద్మావతి, అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించిన అనంతరం శమీపూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించి రావణుని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, ఆలయ ఇఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మం బోయిన యాదగిరి ముదిరాజ్, పోరెడ్డి జంగారెడ్డి, చింతపట్ల జ్ఞానేశ్వరచారి, కొత్త జనార్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు అర్కల భూపాల్‌రెడ్డి, గజ్జెల రాంచందర్, పోరెడ్డి పద్మా భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ దేశానికే దిక్సూచి : వంజరి ప్రవీణ్‌కుమార్

**మలక్‌పేట,అక్టోబర్ 7 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ దేశానికే దిక్సూచి అని టిఆర్ఎస్‌నాయకులు వంజరి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మలక్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా మార్చడం జరిగిందన్నారు. కెసిఆర్ ఏ నిర్ణయం తీసుకున్న వ్యూహాత్మకంగా ఉంటుందన్నారు. అన్ని రాష్ట్రాల నాయకులు, కార్యకర్తలు, ప్రజల మద్దతు సిఎం కెసిఆర్‌కు ఉంటుందన్నారు.

## లక్ష్మీ గణపతి ఆలయంలో ముగిసిన ఉత్సవాలు

**సరూర్‌నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్ శివసాయినగర్ కాలనీ శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిసాయి. ఆలయ ప్రధాన అర్చకులు వడ్లమాని లక్ష్మీ గణపతి రావు అధ్వర్యంలో దుర్గాష్టమి, మహర్నవమి, విజయ దశమి పూజలను టిటిడి హిందూ ప్రచార మండలి ప్రతినిధి జనార్ధన్‌రావు సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఆలయ చైర్మన్ తీగల సుభాష్ రెడ్డి, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ఎంవి కృష్ణారావు, వెంకట రమణ, సత్యసూర్య బాపిరాజు, బుచ్చిరాజు, లక్ష్మి, మీనాక్షి, పద్మాతి తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా రామమోహన్‌రావు, సాయి అనూరాధ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.

## కెసిఆర్ చిత్రపటానికి తీగల పాలాభిషేకం

**సరూర్‌నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితి పార్టీగా మార్చడాన్ని స్వాగతిస్తూ మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి శుక్రవారం సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మీర్‌పేట్ మేడిబౌలిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన పార్టీకి చెందిన పలువురితో కలిసి టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా మార్చడాన్ని హరి ్షస్తూ కెసిఆర్ ఫ్లెక్సీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రకటనపై బాలాపూర్‌లో నాయకులు సంబరాలు

**సరూర్‌నగర్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని జాతీయ స్థాయిలో భారత రాష్ట్రీయ సమితి పార్టీగా మార్చడాన్ని హర్షిస్తూ బడంగ్‌పేట్‌మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్‌గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా బాలాపూర్‌కు సంబంధించిన 15, 16, 17 డివిజన్లలో నాయకులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కో–ఆప్షన్ సభ్యుడు గుండోజు రఘునందనచారి, వంగేటి లక్ష్మారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, కళ్లెం గోపాల్‌రెడ్డి, తిమ్మని గిరీష్, జూకంటి సురేష్‌గౌడ్, కొప్పుల రాజు, అరవింద్‌గౌడ్ పాల్గొన్నారు.

## వణ్యప్రాణుల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**హయత్‌నగర్, అక్టోబరు 7 ప్రభాతవార్త:** జంతుజాలం అంతరించి పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. అక్టోబరు 2 నుంచి 8వ తేదీవరకు నిర్వహించే వైల్డ్ లైఫ్ వీక్‌లో భాగంగా ఆటోనగర్ డీర్‌పార్కు సమీపంలో అటవీ అధికారులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వణ్యప్రాణులను కాపాడాలన్న దృక్పదంతో 1952లో వారోత్సవాలను ప్రారంభించినట్లు వివరించారు. వన్యప్రాణుల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం ఇండియన్ బోర్డ్‌అఫ్ వైల్డ్‌లైఫ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ క్రమంలో వాటి ఉనికిని అంతరించిపోకుండా పర్యావరణ వేత్తలు, కార్యకర్తలు, విద్యావేత్తలతో కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా చలన చిత్ర ప్రదర్శన, వ్యాసరచన, పెయింటింగ్, డిబేట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారి విష్ణువర్ధన్, మాజీ కార్పొరేటర్లు విఠల్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ డివిజన్ కమిటీల అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, చెన్నగోని శ్రీధర్‌గౌడ్, నాయకులు భాస్కర్‌సాగర్, గుడాల మల్లేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రకటనపై నేతల హర్షం



మంత్రిని కలిసిన బాలాపూర్ టిఆర్ఎస్ నాయకులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితి పార్టీగా సిఎం కెసిఆర్ మార్చడాన్ని హర్షిస్తూ శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసారు. నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్‌కు చెందిన కో–ఆప్షన్ సభ్యుడు గుండోజు రఘునందనచారి, సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్ళెం ఎల్లారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మని గిరీష్, జూకంటి సురేష్‌గౌడ్, కొప్పుల రాజు, హరిగౌడ్, అరవింద్ గౌడ్ తదితరులు మంత్రిని కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలతో పాటు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేత

**ఉప్పల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** ఉప్పల్ ఈస్ట్ కల్యాణపురి కమ్యూనిటిహాల్‌లో స్వచ్ఛ సర్వేక్షన్‌లో పనిచేస్తున్న పలువురు పారిశుధ్య కార్మికులకు కాలనీ సంఘం నేతలు కొత్త దుస్తులు అందజేసి సత్కరించారు. అభ్యుదయ వయోధికుల సంఘం, కల్యాణపురి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు కొత్త దుస్తులు అందజేసి సత్కరించారు. కాలనీలో పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఏటా కార్మికులను సత్కరిస్తున్నట్లు తెలిపారు.

## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మండప నిర్మాణానికి భూమి పూజ



మండప భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** కొత్తపేట గ్రామంలోని శ్రీభక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో మండప నిర్మాణానికి భూమి పూజ చేశారు. దేవాలయం ప్రాంగణంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రి వేడుకలు, శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తారు. వేడుకలు నిర్వహించేందుకు మండపాన్ని శ్రీఆంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు లింగాల బిక్షపతిగౌడ్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, లింగాల రాహుల్‌గౌడ్, తాళ్ల శ్రీశైలంగౌడ్, వెంకటేష్‌గుప్తా, కాటా అశోక్‌గౌడ్, బూర్గుల రామేశ్వర్‌గౌడ్, శశిధర్‌పటేల్, లింగాల అంజన్, తోట శ్రీనివాస్ యాదవ్,కాట దాసు, లింగాల నరేందర్‌గౌడ్, లింగాల నర్సింగ్‌గౌడ్, కోయగుర రమేష్‌గౌడ్, రాచకొండ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌కు సత్కారం



కార్పొరేటర్ గీత ప్రవీణ్‌ను సత్కరిస్తున్న డివిజన్ నేతలు, కార్యకర్తలు

**ఉప్పల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** దసరా పండుగ సందర్భంగా చిలుకానగర్ డివిజన్‌కు చెందిన పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్‌ను కలిసి సత్కరించారు. దసరా పండుగను డివిజన్ ప్రజలు ఆనందోత్సవాలతో చేసుకున్నారని, ప్రతి ఒక్కరు ఒక కుటుంబంలో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. పండుగలు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు కొండల్‌రెడ్డి, జగన్, సుభద్ర, అండాలమ్మ, లక్ష్మి, అబ్బూబాయ్, ప్రవీణ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అలయ్ బలయ్‌లో కొత్తపేట వాసులు



గవర్నర్ దత్తాత్రేయతో విజయరంగ

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తపేటకు చెందిన పలువురు పెద్ద ఎత్తున హాజరై అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట లైన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బి.విజయరంగా, సైకం రేణుకరెడ్డి, కోలా శ్రీనివాస్, డాక్టర్ ఇందిరాప్రియాదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనోత్సవ ర్యాలీ



ఊరేగింపులో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి, ఆకుల మహేందర్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను నిమజ్జనోత్సవాలకు తరలించారు. బీరప్పగడ్డలోని కోల రవికుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి, సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మహేందర్, అన్న బాలకృష్ణ, నిరంజన్‌చారి, ఏమాండ్ల రాంరెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దసరా నవరాత్రి సందర్భంగా పూజలు అందుకున్న అమ్మవారికి పూజలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దసరా ఉత్సవాలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## పేదలు, వికలాంగులకు వరల్డ్ విజన్ ఇండియా చేయూత : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**వనస్థలిపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** హస్తినాపురండివిజన్ రోషన్‌దౌలాలో వరల్డ్ విజన్ ఇండియా ఆధ్వర్యంలో పేద ప్రజలు, వికలాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తోపుడు బండి, కుట్టు మిషన్లు, చీరెలు, నిత్యావసర వస్తువులను ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పక్కవారికి సాయంచేయాలనే ఆలోచన గర్వించదగ్గని వరల్డ్ విజన్ ఇండియా సంస్థకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ ఇండియా హైదరాబాద్ మేనేజర్ దీపక్ కుమార్, విజయ్‌కుమార్, రీనా, జ్యోతి, డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షుడు సత్యంచారి తదితరులు పాల్గొన్నారు.

## ఇనయ ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్టును ప్రారంభించిన హోం మంత్రి మహమూద్ అలీ



ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్టును ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మజీద్ ఈ–కుబా, మదర్స, ఇనయ ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్టును శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ ప్రారంభించారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని మౌలాలి డివిజన్‌లో స్థానిక ముస్లిం మజీద్ కమిటీ సభ్యులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మజీద్ ఈ–కుబా, మదర్స, ఇనయ ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, జితేంద్రనాథ్, నాయకులు అమీనుద్దీన్, ఉపేందర్ రెడ్డి, రాము యాదవ్, సత్తయ్య, భాగ్యనంద్, సంతోష్ నాయుడు, అనిల్ కిశోర్, ఇబ్రీం, సాదిక్, ఆదినారయణ, మందభాస్కర్, చందు, సంతోష్, మైమూదా, షకీల్, మబ్బు, మజీద్ కమిటీ సభ్యులు సయ్యద్ హబీబ్, నయీమ్, ఇంతియాజ్, ఖిల్జి రహీమ్ అబ్దుల్లా, మజీద్, ఇమామ్, మైనార్టీ నాయకులు రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు తరలిన కాషాయం దండు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** మునుగోడులో జరగనున్న ఉప ఎన్నికలకు బిజెపి నాయకులు పెద్దఎత్తున తరలి వెళ్లారు. సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ నేతృత్వంలో మునుగోడు నియోజకవర్గంలో వారికి కేటాయించిన మండలాలకు తమ అనుచరులతో కలిసి ప్రచారానికి బయలుదేరారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు కూడా ఉపఎన్నికల ప్రచారానికి తరలి వెళ్లారు. మునుగోడులో బిజెపి ఘనవిజయం సాధిస్తుందని ఈ సందర్భంగా కార్పొరేటర్లు తెలిపారు.

## దుర్గామాతకు ఈటెల రాజేందర్ పూజలు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఈటెల రాజేందర్

**సరూర్‌నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మునిస్పల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడలో ప్రతిష్టించిన దుర్గామాతకు హుజూరాబాద్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు ఈటెల రాజేందర్ ప్రత్యేక పూజలు చేశారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భారీ స్థాయిలో నిర్వహించే గుర్రంగూడ గ్రామానికి విచ్చేసి అమ్మవారి మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కౌన్సిల్ బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్‌తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకోసం లైబ్రరీని ఏర్పాటు చేయడమే విహార్ ఫౌండేషన్ లక్ష్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న బలదేవరెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** పేద విద్యార్థుల కోసం లైబ్రరీని ఏర్పాటుచేసి, పోటీ పరీక్షలకు స్టడీ మెటీరియల్స్‌ను అందజేయడమే లక్ష్యమని విహార్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల బలదేవరెడ్డి అన్నారు. తుర్కయంజాల్‌మున్సిపాలిటీ కోహెడగ్రామంలో నిర్వహించిన సంస్థ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కసరమోని లక్ష్మయ్య హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బలదేవరెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా నమ్మిన సిద్ధాంతం కోసం నిజాయితీగా ప్రజా జీవితాన్ని గడుపుతూ ఎందరో నాయకులకు మార్గదర్శిగా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, టీవి సామ్సంగ్‌రాజ్, కొత్త శంకర్ రెడ్డి, బద్దం సదాశివారెడ్డి, మూల రవి, కొబ్బరి చెట్టు బిక్షపతి, బుడ్డ విజయబాబు, వాణి, సంధ్య, నిరోషా, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శిగా కృష్ణమాదిగ



కృష్ణమాదిగకు ఉత్తర్వులను అందజేస్తున్న పాపయ్య

**మలక్‌పేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూసారాంబాగ్‌కు చెందిన కొత్వాల్దార్ కృష్ణమాదిగ నియమితులయ్యారు. ఎమ్మార్పీఎస్ జాతీయాధ్యక్షుడు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగలు కృష్ణకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ పటిష్టతకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బట్టు దాసురావు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్‌కు వినతి : ఎమ్మెల్యే మైనంపల్లి



సిఎం కేసీఆర్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో అభివృద్ది పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మల్కాజిగిరిఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు సిఎం కేసీఆర్‌ను కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అభివృద్ది పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటికోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఎన్నో అభివృద్ది కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేద ప్రజలకు చేపడుతున్ న పథకాలు ఇంత వరకు ఏ ప్రభుత్వం చేపట్టలేదని తెలిపారు.

## ద్వారకామాయి పీఠంలో మహా సమాధి ఉత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న గోపాలకృష్ణానంద స్వామీజీ

**సరూర్‌నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లోని శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో బాబా 104వ మహా సమాధి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. శ్రీ షిర్డీ సాయిబాబా మహా సమాధి అయిన రోజు సందర్భంగా పీఠాధిపతి పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ మంగళ శాసనములతో ఉత ్సవాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బాబాకు హారతి, విగ్రహానికి మంగళ స్నానం, పుష్పాలంకరణ, ప్రత్యేక భజనలు అనంతరం మహా హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా శ్రీదేవి శరన్నవ రాత్రి ముగింపు ఉత్సవాల పూజలను కూడా ఘనంగా జరిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఎఎస్ అధికారిణి జానకి కొండపి, మాజీ ఐపిఎస్ గిరీష్‌కుమార్, జడ్జి ఎంవి రమేష్, సాయి భక్తులు అనితారెడ్డి, జమునారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రమేష్‌గౌడ్, చారి, మల్లాది విజయసారథి, మల్లాది శ్రీనివాస్, పీఠం మాతాజీ విజయశ్రీ, రాధాకృష్ణ, లలిత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలు : హోంమంత్రి మహమూద్ అలీ



పోచమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న హోంమంత్రి మహమూద్ అలీ

**మలక్‌పేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ఉత్సవాలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. మలక్‌పేటలోని శ్రీ పోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహంవద్ద జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమంకోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట నియోజకవర్గ ఇంఛార్జి ఆజం అలీ, ఆలయ ప్రతినిధులు పిటి శంకర్‌ముదిరాజ్, తులసి సురేష్‌కుమార్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, శ్రీధర్ ముదిరాజ్, టిన్నుసింగ్, బాబు సుదర్శన్, బాబు శ్రీనివాస్, భువనేశ్వరి, రామేష్, రాముయాదవ్, నరేందర్‌ముదిరాజ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జయదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజల్లో పాల్గొన్న లక్ష్మీప్రసన్న

**వనస్థలిపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** వనస్థలిపురంలోని శ్రీ జయ దుర్గాదేవి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బియన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీకార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. అంతకుముందు అమ్మవారిని దర్శించుకొని పూజలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ పద్మకుమారి, మహిళ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పరిశ్రమల పేరుతో పేదల భూములు లాక్కుంటున్న ప్రభుత్వం



సభలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ అబ్దుల్లాపూర్‌మెట్టు మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇ. జంగారెడ్డి, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బి.మధుసూదన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు అధికంగా ఉండడంతో బలహీన వర్గాలవారికి ఇచ్చిన అసైన్డ్ భూములను హెచ్‌ఎండిఏ లేఔట్, పరిశ్రమల పేరుతోనూ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా గుంజుకుంటుందని, రియల్టర్లు వందల ఎకరాలు కబ్జాలు చేసి ప్లాట్లుగా మార్చే అమ్ముకుంటున్న, పట్టించుకునే నాధుడు లేడు కానీ పేదలకి మాత్రం ఇంటి స్థలానికి నోచుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావడంతో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా దేవిడి మునీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇరుగు బిక్షపతి, కమిటీ సభ్యులు కలిపి మొత్తం 11 మందితో కమిటీని ఏర్పాటు చేసారు.